వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 13, మే 2024 16 పేజీలు



# ఓటుకు వేళాయె...



**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకమైన వరంగల్ పార్లమెంట్‌లో పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అయితే సమయం ముగిసినా క్యూలో నిల్చోన్న వాళ్లకు ఓటేసేందుకు అనుమతి ఇస్తారు. లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ సెంటర్లలో ఆదివారం పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని అంద జేశారు. సిబ్బంది ఈవీలను

- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- వరంగల్ లోకసభ పరిధిలో కేంద్రాల ఏర్పాటు
- పోలింగ్ మెటీరియల్ పంపిణీ
- గట్టి పోలీస్ బందోబస్తు
- 42 మంది అభ్యర్థుల పోటీతో మూడు బ్యాలెట్ యూనిట్లు

2 లో..



# వైన్ షాపులకు సీల్ బెల్ట్ షాపుల్లో సేల్ !

- అందరికీ తెలిసిందే !
- ఎవరికి తెలియనిదీ కాదు !

**పరకాల-ప్రభాతవార్త:** లోక్ సభ ఎన్నికల దృష్ట్యా మద్యం షాపులకు శనివారం సాయంత్రం 6 గంటలకు ఎక్సైజ్ శాఖ అదికారులు,ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సీల్ వేసింది. దీంతో ఈనెల 13న జరిగే లోక్‌సభ పోలింగ్ అనంతరం వైన్ షాపులు తెరిచే వెసులు బాటు కల్పించింది.కాగా శనివారం సాయంత్రం 6గంటలకు వైన్ షాపులకు సీల్ వేయబడుతుందని తెలిసి మద్య పాన ప్రియులు కొందరు ముందు జాగ్రత్త పడ్డారు. 48గంటలు ఎన్నికల బంద్ సందర్భంగా బెల్ట్ దందా కొనసాగించేవారు రూ.50వేల నుంచి రూ.లక్ష విలువచేసే మద్యాన్ని

# క్రీడలు ఆడేది ఎట్లా?

**పరకాల-ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడల పట్ల ఆసక్తి కల్పించాలనే ఉద్ధేశంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఖర్చుతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. పేరుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించలేదు. దీంతో




2 లో..

# ఎవరికి ఓటేద్దాం..?



- ఎంపీ అభ్యర్థులపై ఓటర్ల ఆరా
- నేతల గుణగణాలపై చర్చ
- ప్యాకేజీ తేల్చండి.. ప్యాకప్ చేస్తామంటూ అభ్యర్థులకు ఆఫర్
- తాయిలాల కోసం కోవర్టులు
- ఎవరు విజయం సాధిస్తారోనని టాక్

## ఎక్కడ చూసినా ఇదే టాపిక్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేద్దాం..ఎవరికి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయని ప్రజల్లో చర్చనడుస్తుంది. చౌరస్తా, టీపాయింట్, హోటళ్ల వద్ద ఏ నలుగురు వ్యక్తులు కలిసినా అదే అంశంపై చర్చిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్థుల గుణగణాలు, ఇప్పటి వరకు వారి చేసిన సేవా కార్యక్రమాలపై ఆరా తీస్తున్నారు. ఆయా పార్టీల స్థానిక లీడర్ల తీరును గమనిస్తున్నారు. కాగా, పోలింగ్ కొన్ని గంటల్లో ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది.

**అభ్యర్థుల గుణగణాలపై...**


ఎంపీ ఎన్నికల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన పోలింగ్ మరోకొన్ని గంటలు ఉండడంతో గ్రామాల్లో, పట్టణాల్లో ఒకటే చర్చ జరుగుతుంది. ఏ నలుగురు కలిసిన ఇదే చర్చ సాగుతుంది. ఆయా పార్టీల అభ్యర్థుల గుణగణాలు, ఇప్పటి వారు చేసిన సేవా కార్యక్రమాలపైన కూడా ఆరా తీస్తున్నారు. ఎవరికి ఓటు వేస్తే బాగుంటుందని ఓటర్లు మాట్లాడుకుంటూ కనిపిస్తున్నారు.


**ఎంతిస్తవ్.. ఏం చేస్తవ్..** వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. బీజేపీ నుంచి అరూరి రమేష్, బీఆర్ఎస్ తరుఫున సుధీర్‌కుమర్, కాంగ్రెస్ నుంచి కడయం కావ్య వరంగల్ లోకసభ ఎన్నికల్లో తలపడుతున్నారు. వీరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజక ఓటర్లను నేరుగా కలిసే అవకాశం లేనందున స్థానిక నాయకులనే నమ్ముకున్నారు. దీంతో ఓట్లు కావలంటే మే చెప్పింది చేయాలి.. మాకు కావాల్సింది ఇయ్యాలి.. మా సంఘం ఓట్లు గిన్ని ఉన్నయ్.. ఎంతిస్తవ్..ఎం చేస్తవ్ అంటూ అభ్యర్థులను డిమాండ్ చేస్తున్నాయి. ప్యాకేజీ తేల్చేయ్.. ప్యాకప్ చేస్తామంటూ ఆఫర్లు ప్రకటిస్తున్నారు. దీంతో 'ఏ పుట్టలో ఏ పాముందో' తెలియక ఇచ్చేస్తే పోలా అని అభ్యర్థులు రేడీ అయ్యారు.

**కోవర్టులతో భయం..భయం..**

ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆభ్యర్థులు ఆశజూపుతున్న తాయిళాల కోసమే కోవర్టులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీలకు చెందిన సెంకడ్ క్యాడర్ అటు ఇటూ జంపులు కావడంతో వారితో కోవర్టు ఆపరేషన్ చేస్తున్నారని సమాచారం. అన్ని నియోజకవర్గాల్లోని ప్రధాన పార్టీల అభ్యర్థులు కోవర్టుల సమాచారం మీదనే ప్రచారం సాగించినట్లు తెలుస్తోంది. అలాగే ప్రత్యర్థుల వద్ద నమ్మకమైన అనుయాయులను పెట్టి వారి బలబలాలు తెలుసుకుంటున్నారు. సమాచారానికి తగ్గ ఫలితంగా ఆర్థికంగా, వస్తు పూర్వకంగా కోవర్టులకు

2 లో..





# ఎవరికి ఓటేద్దాం ?

మొదటి పేజీ తరువాయి :

**క్యాడర్ లేకనే సమస్య..**

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులకు క్షేత్ర స్థాయిలో సొంత అనుచరగణం, కార్యకర్తలు లేకపోవడంతో ఇటువంటి సమస్యలు ఎదురైంది. బీజేపీ నుంచి బరిలో ఉన్న అరూరి రమేష్ సుధీర్ఘకాలం పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా పనిచేశారు. దీంతో మిగతా ఆరు నియోజకవర్గాల్లో ఆయనకు చెప్పుకోదగ్గ అనుచరగణం, బీజేపీకి పూర్తిస్థాయిలో క్యాడర్‌లేదు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను ఈ ప్రాంతానికి వలస నేతగానే భావిస్తున్నారు. అలాగే ఇక్కడ వర్గ పోరు, ఆమె తండ్రి కడియం శ్రీహరి మీద ఉన్న వ్యతిరేకతతో పాటు స్థానిక ఎమ్మెల్యేలు సహకరించడం లేదని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ కూడా ఇక్కడ కొత్త వాడే కావడం, పార్టీ అధికారంలో లేకపోవడం, చాలమంది ఇతర పార్టీలకు వలస పోవడంతోపాటు పార్టీలో ఉన్న ముఖ్య నేతల్లో సమన్వయం లోపించిందని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. దీంతో ప్రధాన పార్టీల నేతలు పార్లమెంట్ నియోజకవర్గానికి కొత్త వారు కావడం, కార్యకర్తల బలం పూర్తిస్థాయిలో లేకపోవడంతో అంతా డబ్బు రాజకీయాన్ని నడిపించాలని చూస్తున్నట్లు వారి అను చరగణమే కోడై కూస్తుంది.

### కోవర్టులతో భయం..భయం..

**ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆశజూపుతున్న తాయిలాల కోసమే కోవర్టులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీలకు చెందిన సెంకడ్ క్యాడర్ అటు ఇటూ జంపులు కావడంతో వారితో కోవర్టు ఆపరేషన్ చేస్తు న్నారని సమాచారం. అన్ని నియోజకవర్గాల్లోని ప్రధాన పార్టీల అభ్యర్థులు కోవర్టుల సమాచారం మీదనే ప్రచారం సాగించినట్లు తెలు స్తోంది. అలాగే ప్రత్యర్థుల వద్ద నమ్మకమైన అనుయాయులను పెట్టి వారి బలబలాలు తెలుసుకుంటున్నారు. సమాచారానికి తగ్గ ఫలితంగా ఆర్థికంగా, వస్తు పూర్వకంగా కోవర్టులకు అందుతోంది. దీంతో కోవర్టులుగా అవతారం ఎత్తిన కొందరూ అనతి కాలంలోనే ఆర్థికంగా పుంజుకుంటున్నట్లు తెలుస్తోంది. కోవర్టులు ఉదయం నుంచి రాత్రి వరకు ఇతర పార్టీల అభ్యర్థుల చుట్టూ తిరుగుతూ వారి సమాచారాన్ని సేకరిస్తూ రాత్రి కల్లా సొంత పార్టీ గూటికి చేరుతున్నట్లు తెలుస్తోంది. ఉదయం నుంచి అవతలి పార్టీ కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి రాత్రి కోవర్టులు ఇచ్చే సమాచారము అభ్యర్థులకు కీలకం అవుతోందని గుసగుసలు వినపడు తున్నాయి. అలాగే కోవర్టులు ఇచ్చిన సమాచారంతో నిర్ణయం తీసు కుంటే మొదటికే మోసం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నారు.**

# ఓటుకు వేళాయే..

మొదటి పేజీ తరువాయి :

ఎన్నికల సామాగ్రిని అందజేశారు. సిబ్బంది ఈవీలను తీసుకుని ప్రత్యేక వాహనాల ద్వారా వారిగి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ సందర్భంగా అన్ని పోలింగ్ స్టేషన్ వద్ద భారీ బందో బస్తును ఏర్పాటు చేశారు. వెబ్‌క్యాస్టింగ్ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలిస్తారు. 18,24,466మంది ఓటర్లు వరంగల్ లోక్‌సభ పరిధిలో 18,24,466 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 8,95,421 మంది పురుషులు, 8,26,648 మంది మహిలా ఓటర్లు ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు మంది 397 ఓటర్లు ఉన్నారు. ఓటు వేసేందుకు 1900 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చూశారు. పోలింగ్ నిర్వహణ కోసం మైక్రో అబ్జర్వర్లను నియమించారు. సెక్టోరియల్ అధికారులను నియమించారు. నోడల్ అధికారులను ఎన్నికల్లో విధుల్లో నిమగ్నమయ్యారు. వరంగల్ లోకసభ ఎస్సీ నియోజకవర్గం నుంచి 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ లోకసభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నవి. ఈ నియోజకవర్గాల వారిగా పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, పోలింగ్ ఆఫీసర్లకు రెండు సార్లు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు సంబంధించి సెక్టోరియల్ అధికారులు కీలకపాత్రను పోషించనున్నారు. ఈ సెక్టోరియల్ అధికారులకు పోలింగ్ కేంద్రాల వారిగా ఈవీఎంల పంపిణీ పూర్తయింది. కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్‌లతో కూడిన ఈవీఎం, ఇతర పోలింగ్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**పోలింగ్ సిబ్బందికి..ప్రత్యేక 'మెనూ'..**

పోలింగ్ సిబ్బందికి రెండు రోజుల పాటు బోజన వసతి సౌకర్యాలను కల్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు జారీ చేసిన ప్రత్యేక మెనూను పాటించాలని రిటర్నింగ్ అధికారి సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలను జారీ చేశారు. వేసవి కాలం కావడం.. వడగాల్పులు వీస్తుండడంతో పోలింగ్ సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా నిమ్మరసాన్ని, మజ్జిగను అందించాలని ఆ మెనూలో పేర్కొన్నారు. మంచి నీటి సౌకర్య కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తారా..?**

పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించే పోలింగ్ సిబ్బంది టెన్షన్‌కు గురవుతున్నారు. ప్రతీ సారి ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న అసౌకర్యాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొంటూ పూర్థి స్థాయిలో సౌకర్యాలను కల్పించాలని శిక్షణ కేంద్రాల్లో అధికారులకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు విజ్ఞప్తులు చేశారు. ఎండలు మండుతుండడం..వడగాల్పుల నేపథ్యంలో..పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రధానంగా పోలింగ్ పూర్తయిన తరువాత పోలింగ్ మెటీరియల్‌ను రిసీవ్ చేసుకునే కేంద్రాల్లో అరకొర కౌంటర్లు ఏర్పాటు చేయడంతో గంటల కొద్ది బారులు తీరాల్సి వస్తున్నందున అధనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలనే విన్నపాలను అధికారులు అమలు చేస్తారో..? లేదో..? వేచిచూడాల్సి ందే.

**మూడు బ్యాలెట్ యూనిట్లు..**

వరంగల్ లోకసభ నుంచి 42 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. దీంతో మూడు బ్యాలెట్ యూనిట్లను వాడాల్సి న పరిస్థితి నెలకొంది. పోలింగ్ కంపార్ట్‌మెంట్‌లో ఈ మూడు బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్‌లను ఏర్పాటు చేసే విధంగా సౌకర్యాలను కల్పించాల్సి ఉంది. రెండు బ్యాలెట్ యూనిట్లు, ఒక వీవీ ప్యాట్ ఉన్నపుడే పోలింగ్ కేంద్రాల్లో సమకూర్చిన టేబుల్స్ ఇరుకుగా ఉండేది. అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు మూడు బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్‌లతో కూడిన కంపార్ట్‌మెంట్‌కు కావాల్సి న పెద్ద టేబుల్ ఉండేలా చూడాలని శిక్షణ కేంద్రంలోనే అధికారులకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు విజ్ఞప్తులు చేశారు. ఈ విజ్ఞప్తులపై అధికారులు ఎలా స్పందిస్తారో.. వేచిచూడాల్సి ందే.

**గట్టి పోలీస్ బందోబస్తు..**

వరంగల్ లోకసభ పరిధిలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రంతో పాటు పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే పోలీసులు బందోబస్తు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకున్న పోలీస్ బలగాలు ఆ పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

**లోక్‌సభ స్థానం : వరంగల్(ఎస్సీ)**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | పురుషులు | మహిళలు | ఇతరులు |
|---|---|---|---|---|
| స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) | 295 | 1,25,210 | 1,28,898 | 02 |
| పాలకుర్తి | 296 | 1,26,411 | 1,29,090 | 13 |
| పరకాల | 239 | 1,08,076 | 1,14,305 | 02 |
| వరంగల్ పశ్చిమ | 244 | 1,39,322 | 1,44,108 | 16 |
| వరంగల్ తూర్పు | 230 | 1,25,638 | 1,32,518 | 339 |
| వర్ధన్నపేట | 279 | 1,34,257 | 1,39,491 | 18 |
| భూపాలపల్లి | 317 | 1,36,507 | 1,40,238 | 07 |
| మొత్తం | 1,900 | 8,59,421 | 9,28,648 | 397 |

# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## – మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు, 35,818 మంది ఓటర్లు

నేరేడుచర్లటౌన్ మే 12 ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సోమవారం మండలంలో నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద పట్టణం, మండలంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలోని 17 గ్రామ పంచాయితీలలో మొత్తం 35,818 మంది ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి 43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 170 మంది సిబ్బందిని నియమించారు. ఎన్నికల సిబ్బందితోపాటు శాంతి భద్రతల పర్యవేక్షణ కోసం మొత్తం 75 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించారు. ఇద్దరు ఎస్ఐలతోపాటు 8 మంది హెడ్ కానిస్టేబుల్స్, 13మంది పోలీసులు, కానిస్టేబుల్స్, 11 మంది పారామిలటరీ సిబ్బంది, హోం గార్డులు 41 మం దిని నియమించారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పివో ఒకరు, ఏపివో ఒకరు, ఓపివో ఇద్దరిని నియమించగా, వీరితోపాటు పోలీస్ సిబ్బంది అదనంగా విధులు నిర్వహిస్తారు. మండలంలోని మేడారం, పెంచికల్‌దిన్న, కల్లూరు గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా ఉండకూడదని అధికారులు సూచించారు. ఎని న్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప ్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు చర ్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు.

# క్రీడలు ఆడేది ఎట్లా?

మొదటి పేజీ తరువాయి :

కల్పించలేదు.దీంతో అవి నిరుపయోగంగా మారాయి.అయితే వాటిని కొన్ని చోట్ల ఊరికి దూరంగా,మరికొన్ని చోట్ల శ్మాసన వాటికల పక్కనే ఏర్పాటు చేశారు.క్రీడా ప్రాంగణాల్లో కనీస గ్రామాల్లో చెట్లు,గుట్టల మధ్య ఏర్పాటు చేశారు.క్రీడా ప్రాంగణాల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో గ్రామీణ యువతకు ఆటలపై ఆసక్తి కలుగక పోగా,కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.ఏ గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో కూడా కనీస సౌకర్యాలు,వసతులు కనిపించడం లేదు.ఉపాధిహామీ పథకం నిధులతో ప్రతి పంచాయతీ పరిధిలో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.20 గుంటల స్థలంలో కబడ్డీ, ఖోఖో, షెటిల్, కోర్టు, వాలీబాల్, కోర్టు వంటివి ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ,యువకులకు ఆటలు నేర్చుకునే ఉద్దేశంతో క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు.క్రీడా ప్రాంగణాల కోసం సుమారు రూ.5 లక్షల వరకు ఖర్చు చేయాలని నిర్ణయించి పనులు పూర్తి చేసే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకొచ్చింది. హడావిడిగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల నిర్వహణకు ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాలు అలంకర ప్రాయంగా మారాయి.లక్షల ఖర్చు చేసిన మైదానాలు ఎందుకు పనికి రాకుండా పోయాయి.పనులు నిర్వహించి గత సర్పంచ్‌లకు బిల్లులు రాక,ఏర్పాటు చేసినవి ప్రజలకు ఉపయోగపడక క్రీడా మైదానాలు ఎందుకు ఏర్పాటు చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా నూతన ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామీణ క్రీడా ప్రాంగణాల్లో కనీస వసతులు కల్పించి యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# వైన్ షాపులకు సీల్,బెల్ట్ షాపుల్లో సేల్ !

మొదటి పేజీ తరువాయి :

కొనుగోలు చేసి గ్రామాలకు తరలించుకోవడం కనిపించింది.స్వతహాగా సరుకును ఖరీదు చేసుకోవడం కనిపించింది.ఈ క్రమంలో 48 గంటల కాలంలో గ్రామాలలో, పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో బెల్ట్ దందా యదేచ్ఛగా నిర్వహించబడుతుంది.ఎలాగంటే కులానికి ఎంత అంటే తలపిడికెడు అన్న చందంగా బెల్ట్ దందా కొనసాగుతోంది.ఎందుకంటే తాగినోడే కట్టేరా తాటి పన్ను నాకు సంబంధం లేదు అన్న చందంగా అధిక ధరకు అమ్మే బెల్ట్ దందాలో వచ్చే ఆదాయంలో ఎవరికీ ఎంత వాటా ఇవ్వాలో ముందే తీర్మానం అయిపోతుంది.దీంతో ఇన్నాళ్లుగా బెల్ట్ దందా ఎలాంటి అడ్డుకట్ట లేకుండా ఏరులై పారుతోంది.బంద్‌ల పేరుతో బెల్ట్ దందాతో మద్యం వ్యాపారం విపరీతంగా పెరిగిపోవడం గమనార్హం.దాంతో మద్యం విక్రయాలు ప్రభుత్వానికి ఆదాయాన్ని ఇచ్చే వనరుల్లో ఒకటిగా మారిపోయింది.అందిన కాడికి దండుకోండి..ఇష్టం వచ్చినంతా తాగండి.ఈ విషయంలో ఎలాంటి నియమ నిబంధనలు మద్యపాన ప్రియులకు ఉండవు.

# ప్రతి ఒక్కరు ఓటు వేసి ఓటును సద్వినియోగం చేసుకోవాలి

## - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు మే 12 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం పోలింగ్ కేంద్రాలను, ఏర్పాట్లను తహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. ఈ సందర ్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఓటర్లంతా ప్రతి ఒక్కరు ఓటువేసి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ పవిత్రమైన ఓటు హక్కును నిర్ల క్ష్యం చేయవద్దని, తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మండలంలో అని ్న గ్రామాలలో 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 33,878 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7నుంచి సాయంత్రం 6 వరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు, పోలింగ్ విధానం క్రమశిక్షణగా జరగాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పలువురు ఎన్నికల అధికారులుపాల్గొన్నారు.

# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు మే 12 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, సూర్య నమసా ్కరములు, హారతులు, అ భిషేకములు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరిగిరినాధుని రంగభట్టరాచార్యులు, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నల్లాన్ చక్ర వర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాడల్ పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసిన అధికారులు

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

మండలంలో మూడు పోలింగ్ కేంద్రాలను మాడల్ పోలింగ్ కేంద్రాలుగా అధికారులు ఏర్పాటు చేసారు. గత అసెంబ్లీ ఎన్నికల నుండే ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న ఎన్నికల అధికారులు ఈ సారి కూడా మాడల్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ఓటర్లను ఆహ్వానిస్తూ సిద్ధం చేసారు. గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన 22వ పోలింగ్ బూత్‌ను మహిళా ఆదర్శ పోలింగ్ బూత్‌గా ఎంపిక చేయగా పోలింగ్ కేంద్రం వద్ద ఆ దిశగా ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈ పోలింగ్ కేంద్రంలో 1044 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అదేవిధంగా గూడూరు గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహిస్తున్న 25వ పోలింగ్ బూత్‌ను ఆదర్శ పోలింగ్ కేంద్రంగా గుర్తించగా ఆకర్షణీయంగా ఏర్పాట్లు చేయగా ఇందులో 1077 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలోని గుండెంగ పరిధిలోని తెజావత్‌రాంసింగ్‌తండాలో ఏర్పాటు చేసిన 3వ పోలింగ్ బూత్‌ను యూత్ పోలింగ్ కేంద్రంగా నిర్ణయించి అక్కడ




కూడా అవసరమైన ఏర్పాట్లు చేసారు. ఈ పోలింగ్ కేంద్రంలో ఆ గ్రామపంచాయతి పరిధిలోని 1329 మంది ఓటర్లు ఓటు వేయనున్నారు. ఆయా గ్రామపంచాయతీల పంచాయతి కార్యదర్శులు సహకారంతో ఐకెపి అధికారులు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను అధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ఓటర్లను ఆకర్షించే విధంగా షామియానాలు, కార్పెట్లు పరచి రంగవల్లులు దిద్దారు. ఓటరు అవగాహనకు సంబంధించిన

# పోలింగ్ సర్వం సిద్ధం

*నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త*

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిల్లో నేడు నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని విదాలుగా ఏర్పాట్లను పూర్తిచేసి చేసినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న మొత్తం ఓటర్లు 40,071గాను 45 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు నెల్లికుదురులోని 138 పోలింగ్ కేంద్రం,బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన 148 పోలింగ్ కేంద్రాలను ఆదర్శ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు,విద్యుత్,గాలి,వెలుతురు,మెడికల్ వంటి సౌకర్యాలను కల్పించామని ఓటర్లు తమతమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సిసిలు ఏ పుల్లయ్య,బండపల్లి వెంకటేశ్వర్లు,బిఎల్ఓ ఐ




పద్మ,విఓఏ స్వప్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో

ఇనుగుర్తి : మండలంలోని 12గ్రామపంచాయతీలకు గాను 22పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,మండల వ్యాప్తంగా 18104 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఇంచార్జీ తహశీల్దార్ తల్లూరి దామోదర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మండల కేంద్రంలోని 59వ బూత్‌ను ఆదర్శ బూత్‌గా,63వ బూత్‌ను మహిళలకు

# ఫొటో గ్రాఫర్ సాంబయ్య కుటుంబానికి అండగా

**ఫొటో గ్రాఫర్లు 2లక్షలు, బియ్యం అందజేత**

*మంగపేట మే12, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెంది బందెల సాంబయ్యను ఈనెల 2వ తేదిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఆయన అక్కడిక్కడే మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న ఫొటో గ్రాఫర్ ్స అతని కుటుంబానికి అండగా ఉండాలని ఉమ్మడి వర ంగల్ జిల్లాలోని మంగపేట, ఏటూర్‌నాగారం, వెంకటాపురం, హుజురాబాద్ మండలంలో ఉన్న ఫొటో గ్రాఫర్స్ సంఘం దాతల సహకారంతో వచ్చిన రూపాయలు 2లక్షలు, 1కి ్వంటా బియ్యం, నిత్యవసర సరుకులను ఆదివారం సాంబయ్య దశధిన కర్మ కావడంతో ఆయన కుటుంబానికి అందించినట్లు జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ అక్కపెల్లి రాజేష్, మండల అధ్యక్షులు అక్కపెల్లి నరేష్ తెలిపారు. జిల్లా, మండల ఫొటో గ్రాఫర్స్ నుండి సాంబయ్య కుమార్తెకు యశ్వితకు రూపాయలు 1లక్ష, కుమారుడు చతుర్వేద్‌కు రూపాయలు 50వేలు డిపాజిట్ చేసి అందించినట్లు తెలిపారు. అదే విధంగా ఏటూర్‌నాగారం ఫొటో గ్రాఫర్స్ నుండి రూపాయలు 10వేలు, వెంకటాపురం ఫొటో గ్రాఫర్ల సంఘం నుండి

15వేలు, హుజురాబాద్ నుండి 1క్వింటా బియ్యం, నిత్యవసర సరుకులు, సాంబయ్యతో చదువుకున్న మిత్రులు రూపాయలు 30వేలు అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ వెన్నెల కార్తీక్, పల్లపు రమేష్, లియో విశ్వనాథ్, కోడం రాజు, సాయిరాజు, గణేష్ సాయి, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

**ఓటు మార్పునకు ఓ వజ్రాయుధం**

**వరంగల్ ఏసిపి నందిరాం నాయక్**

*పోచమ్మ మైదాన్, మే12 ప్రభాతవార్త*




దేశ రాజకీయాలను మార్చే శక్తి ఒక ఓటుహక్కుకే ఉందని నేడు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని తన ఓటు ఎవరికి ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడి ఆస్తిత్వానికి ప్రతీకగా ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందన్నారు. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా రాజకీయ తంతుగా భావిస్తున్నారని అన్నారు. దేశం అభివృద్ధి చెంది ప్రజలు బాగు పడాలనే తాపత్రయం ఉండడమే కాదు, అందుకు అవసరమైన సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతిపౌరుడు ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ పేర్కొన్నట్టుగా ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వ విధానాన్నే ప్రజాస్వామ్యం అంటారని అలాంటి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం, స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరం కంకణ బద్దులం కావాలన్నారు. ఓటుద్వారా మచ్చలేని వ్యక్తులను చట్టసభలకు ఎన్నుకోవడం, వారికి పరిపాలనా పగ్గాలు అప్పగించడం మన చేతుల్లోనే ఉందన్నారు. కాని మన ఓటుహక్కును వినియోగించుకునేందుకు తటపట ాయిస్తున ్నామన్నారు. భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తు పెట్టుకుని ఓటుహక్కుని వినియోగించుకోవాలని ఆయన కోరారు.




# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన పోరెండ్ల మనోజ్‌కుమార్ ఇటీవల అకాల మృతిచెందిన విషయం విధితమే.కాగ మృతుడు మనోజ్‌కుమార్ 2008..09 విద్యాసంవత్సరంలో మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 10వ తరగతికి చెందిన తోటి స్నేహితులు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సంతాపం తెలిపిన అనంతరం ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు వరిపెల్లి వెంకటేష్,మద్ది రాజేష్,పొతుగంటి సుధాకర్,బిట్ల విజయ్,వేముల వినోద్,గుగులోతు నరేష ్,మౌనిక, స్పందన,సృజన,విజయలక్ష్మి,జినాగరా జు,మనోజ్,అనీల్,శ్రీకాంత్,నగేష్,బిక్ష పతి ,శిరిష,రాధి క,సందీఫ్,చందన తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రం ముస్తాబ్

*ఆత్మకూరు,మే12 ప్రభాతవార్త*



నేడు జరగనున్న లోక్ సభ ఎన్నికల ఏర్పాట్ల భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్ర ప్రాంగణంలో ఆదివారం అధికారులు మామీడి తోరణాలతో రంగుల పూలతో సుందరగంగా ముస్తాబ్ చేశారు.మండల పరిధిలోన్న అన్ని గ్రామాల్లో పోలింగ్‌కు సజావుగా సాగేందుకు అధికారులు పగడ్బంది ఏర్పాట్లతో పాటు బాలింత తల్లులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసినట్లు ఎంపీడివో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు

# ఓటరు గుప్పెట్లో పాచికలు !

**మూడు ఒకటి తో విజేత,అంతా శకుని మాయలా !**

*పరకాల-ప్రభాతవార్త:*

వరంగల్ లోక సభ బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం ఓటరు గుప్పిట్లోని పాచికల్లో నిక్షిప్తమై ఉంది.ఆ పాచికలో మూడు ఒకటి పడితే విజేత ఎవరో తేలుతుంది.అది జూన్ 4న తేట తెల్లమవుతుంది.ఇదంతా శకుని మాయలా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై పరకాల సెగ్మెంట్‌లో పలు రకాలుగా చర్చ కొన ాసాగుతోంది.ఈసారి పార్లమెంట్ ఎన్నికలు సామాన్యమైనవి కావ ని,ప్రధాన పార్టీల తలరాత మార్చేయవని అంటున్నారు.తానోకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్లుగా అభ్యర్థుల జాతకాలు దిగువ శ్రేణి నాయకుల తీరుపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందన్న విషయం అ ని వార్యం.నజరానాల పంపిణీలో వారే కీలక పాత్ర పోషిస్తున్నారు.కొందరికి ఇచ్చి మరి కొందరికి ఇవ్వకపోవడం కూడా ఇక్కడ ప్రధానంగా పేర్కొనాల్సిన అవసరం ఉంది.నజరానాలతోనే అభ్యర్థుల నసీబ్ మారుతుందన్న విషయం దిగువ శ్రేణి నాయకులైన దళారులకు తెలియక పోవడం హా స్యాస్పదం.దీంతోనే పలువురు అభ్యర్థుల జాతకాలు తలకిందులవుతాయన్న విషయం జగమెరిగిన సత్యం.అభ్యర్థులను నిండా ముంచేది,ఓటర్లను మోసగించేది ఈ దిగువ శ్రేణి నాయకులనేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ**

**-ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**

**-పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు**

**-స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



13వ తేదిన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాఉట చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించిన ఆయన చెక్ లిస్ట్ ప్రకారం మెటీరియల్ పరిశీలన చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు అందించిన సామాగ్రిని సరిచూసుకొని ఏమైనా ఇబ్బందుల ఉంటే సెక్టార్ అధికారులకు తెలియజేయాలన్నారు. సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 5.30 గంటలకు పార్టీ ఏజంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని అన్నారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుదాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. అలాగే ఓటు హక్కు వినియోగాన్ని ఫోటోలు తీయడం నిషేదమని తెలిపారు. రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8 మండలాలలో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 7 మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, అట్టి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 276752 ఓటర్లు ఉన్నారని వారిలో 140238 మంది మహిళా ఓటర్లు, 136507 మంది పురుష ఓటర్లు, థర్డ్ జండర్లు 7గురు, సర్వీస్ ఓటర్లు 194 మంది ఉన్నారని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని కొనసాగుతుందని, ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని టెంట్లు చల్లని త్రాగునీరు, ఫ్యాన్లు, క్యూలైన్లు, వయోవృద్దులకు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వృద్దులు, దివ్యాంగులు, గర్భిణిలు క్యూలైన్లో వేచి యుండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మన జిల్లాలో 62 శాతం పోలింగ్ జరిగిందని ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పేంచేందుకు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు ప్రాధాన్యతను గుర్తించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి ఒక ప్రత్యేకమైన కిట్టు అందించడం జరిగిందని అన్నారు. పిఓ డైరీ నమోదులో అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఎన్నికల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**

**- ఈవీఎంలను భద్రంగా తీసుకెళ్లాలి**

**- పోలింగ్ సామాగ్రిని సరిగా చూసుకోండి**

**- వాహనాలకు జీపీఎస్ అనుసంధానం**

**- ములుగు అసెంబ్లీ సెగ్మెంట్లో 307 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ**

**- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**

**- ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు**

**- ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం పరిశీలన**

*ములుగు, మే 12, ప్రభాతవార్త:*

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టరన, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ప్రక్రియున పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పచెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండా లని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 13న పార్లమెంట్ ఎన్నికలు





ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌లో ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్‌లను సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను భద్రంగా తీసుకొని అప్ర మత్తంగా వెళ్లాలని సూచించారు. అదే విధంగా మెటీరియల్ అంతా ఉన్నదా లేదా అని సరిచూసుకోవలని తెలిపారు. అన్ని సక్రమంగా చూసుకోవాలని, ఏది మర్చిపోవద్దని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధ నల ప్రకారం పనిచేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి తప్పుదాలకు ఆస్కారం ఇవ్వవద్దని, సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జిపిఎస్ అనుసంధానం చేశామని, పటిష్ట పోలీస్ బందోబస్తు మద్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేవిధంగా జాగ్రత్తగా ఇక్కడ తాత్కలింగా ఎర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముకు తరలించాలని అనంతరం అన్ని సెక్టార్ల నుండి ఈవీఎంలు చేరుకున్న తదుపరి మహబూబాబాద్ జిల్లాకు తరలించబడునని పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే ఈవీఎంలను పరిశీలించి సిబ్బందితోనూ మాట్లాడారు. పోలింగ్‌కు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా మే, 13న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. దివ్యాంగులు కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సెకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని పోలింగన కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యదిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి.శ్రీజ, ఆర్డిఓకే. సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది

**-భారీగా ఏర్పాట్లు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం**

**-గ్రామాలకు పోలింగ్ సిబ్బంది**

*పరకాల-ప్రభాతవార్త:*



పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఎన్నికల అధికారులు,వెబ్‌క్యాస్టింగ్ అధికారులు వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డు వద్ద నుంచి బయలుదేరి వెళ్లారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని 239 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలివెళ్లారు. పోలింగ్ ఉదయం 7గంటల నుంచి ప్రారంభం అవుతుండడంతో ఎన్నికల అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుని సోమవారం చేయాల్సిన ఎన్నికల విధులలో ఉపక్రమించారు. అలాగే పోలీసులు కూడా తమకు నియమించిన కేంద్రాల వద్దకు తరలి పోయారు. మహిళా కానిస్టేబుళ్లకు, హోంగార్డులకు ప్రత్యేక రూంలను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహ రించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా క్షణాల్లో అక్కడికి చేరుకునేందుకు అదనపు బలగాలను సిద్దంగా ఉంచారు.

**పటిష్టమైన బందోబస్తు...**

వరంగల్ పార్లమెంట్ ఎన్నిక కోసం మొత్తం నియోజకవర్గంలో 239పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటలకు ప్రారంభం కానున్న పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరగ నుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు.

# నేటి ఎన్నికలకు సర్వం సిద్ధం

*మరిపెడ,మే12,ప్రభాతవార్త*



నేడు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏర్పాట్లు సర్వం సిద్ధమైనట్లు డోర్నకల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు తెలిపారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ ఆగస్టీన్ పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేందుకు 264 బూతులు, 1264మంది ఎన్నికల సిబ్బంది, 32రూట్‌లను 32 జోన్‌లుగా విభజించి అన్ని మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా 144సెక్షన్ విదించినట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 7గంటల నుండి ఎన్నికల ప్రారంభమై సాయంత్రం 6గంటలకు ముగుస్తాయని తెలిపారు. వారి వెంట మరిపెడ తహశీల్దారు సైదులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ సిబ్బంది విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**-జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్,మే12,ప్రభాతవార్త*

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. ఆదివారం స్థానిక సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూలైన్లో వెళ్లే విధంగా చూసుకోవాలని, ఎవరికి కేటాయించిన విధులను వారు బాధ్యతాయుతంగా నిర్వర్తించి పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు కృషిచేయాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్‌లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు లేకుండా చూడాలన్నారు.



ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే సంబందిత అధికారికి సమాచారం అందించాలన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే సిబ్బంది కృషిచేయాలని అదేవిధంగా ఓటర్లు పోలిస్‌లకు సహకరించాలని సూచించారు.

# పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 13(సోమవారం) నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు. ముందుగా ఉదయం 5.30గంటలకు మాక్‌పోల్ నిర్వ హించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిరంతరాయంగా కొనసాగు తుంద న్నారు. జనగామ జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం 14పరిధిలోని జనగామ అదే విధంగా వరంగల్ 15(ఎస్సీ) నియోజకవర్గ పరిధిలో స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఉన్నాయన్నారు. జనగామ నియోజకవర్గంలో 278పోలింగ్ కేంద్రాలలో 2,42,771మంది ఓటర్లు ఉండగా, 1,19,491మంది పురుషులు, 1,23,270మంది మహిళలు కాగా, ఇతరులు 10మంది ఉన్నారన్నారు. అదే విధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 295పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 2,54,110మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 1,25,210మంది పురుషులు, 1,28,898మంది మహిళలు కాగా, ఇత రులు ఇద్దరు ఉన్నారన్నారు. పాలకుర్తిలో 296పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 2,55,514మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో 1,26,411మంది పురుషులు, 1,29,090మంది మహిళలతోపాటు 13మంది ఇతర ఓటర్లు ఉన్నారని తెలియచేశారు. పోలింగ్ ప్రక్రియకు 869పోలింగ్ కేంద్రాలకు 4,132మంది అధికారులను కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి నలుగురు చొప్పున జనగామ నియోజకవర్గానికి 1324, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి 1396, పాలకుర్తి నియోజకవర్గానికి 1412మంది పోలింగ్ అధికారులను కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు ఈవీఎంల కేటాయింపులో



భాగంగా జనగామ నియోజకవర్గంలో బ్యాలెట్ యూనిట్లు 1046, కంట్రోల్ యూనిట్లు 394, వీవీప్యాట్లు 395 కేటా యించగా, స్టేషన్‌ఘన్‌ఫూర్ నియోజక వర్గంలో బ్యాలెట్ యూనిట్లు 1120, కంట్రోల్ యూనిట్లు 418, వివిప్యాట్లు 423, పాలకుర్తి నియోజకవర్గంలో బ్యాలెట్ యూనిట్లు 1122, కంట్రోల్ యూనిట్లు 420, వివిప్యాట్లు 422కేటాయించగా మూడు నియోజక వర్గాలకు కలిపి మొత్తం బ్యాలెట్‌యూనిట్లు 3288కంట్రోల్ యూనిట్లు 1232, వివిప్యాట్లు 1240 కేటాయించినట్లు తెలిపారు. మైక్రోఅబ్జర్వర్‌లు మొత్తం 60మంది ఉండగా జనగామ నియోజకవర్గానికి 25, స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గానికి 16, పాలకుర్తి నియోజకవర్గానికి 21మందిని కేటా యించారు. జనగామ నియోజకవర్గానికి 32రూట్లు ఉండగా 32మంది సెక్టార్ అధికారులు ఉన్నారని, అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గానికి 35రూట్లకు గాను 35సెక్టార్ అధికారులు, పాలకుర్తి నియోజక వర్గాంకు 36రోడ్లుకు గాను 36సెక్టార్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

# జిల్లాలో ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎన్నికల సిబ్బందికి అందించే పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని వరంగల్ పశ్చిమ,పరకాల నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలు,పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, ఏఆర్వోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్‌లను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సోమవారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.పోలింగ్ నిర్వహణకు కేటాయించిన ఎన్నికల సిబ్బంది ఆదివారం సాయంత్రం వరకు చేరుకుంటారని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం వివిధ సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఫేడ్ నెట్,తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తదితర వసతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

ఓటర్లు ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటు హక్కును వినియో





గించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఓటర్లకు పిలుపునిచ్చారు.సోమవారం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు స్వాగతం పలికారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో 244 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యని,2,83,446 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పరకాల నియోజ కవర్గం పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు, 2,22,383 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హనుమ కొండ జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

**పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది పోలీసుల భద్రత మధ్య వాహనాల్లో తరలారు.ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రితో ఎన్నికల అధికారులు,సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరారు. పోలింగ్ సిబ్బంది తరలుతున్న వాహనాల ముందు పరకాల ఏఆర్ఓ డాక్టర్ కె.నారాయణ, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ జెండా ఊపారు. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అధికారులు భోజన, టీ,తదితర వసతులను కల్పించారు.డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి ఏఆర్వోలు పలు సలహాలు సూచనలు చేశారు.




## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్దం చేసిన అధికారులు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

నేడే పోలింగ్.వరంగల్ పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్దం చేశారు.మొత్తం ఓటర్లు 18,24,466, పోలింగ్ కేంద్రాలు 1900.మొత్తం ఓటర్ల సంఖ్య 18,24,466, పోలింగ్ సిబ్బంది 12092.పురుష ఓటర్లు 8,95,421, మహిళా ఓటర్లు 9,28,648, ఇతరులు 397.1839 మంది హోమ్ పోస్టల్ బ్యాలెట్ అందించగా 9544 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం.247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తింపు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటి నుండి 1155 మందికి బైండ్ ఓవర్ చేసిన పోలీసులు.205రూట్లు,981 లోకేషన్లు, 1900 పోలింగ్ బూతులు.సెక్టార్ అధికారులు 206, ఎంఓలు పీఓ 2194, ఏపిఓ 2126, ఓపిఓ 4342.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

**మండలంలో 47708 మంది ఓటర్లు**

*గూడూరు, మే 12, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సోమవారం ఉదయం ప్రారంభం కానున్న క్రమంలో పోలింగ్ సిబ్బంది మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఆదివారం సాయంత్రమే చేరుకున్నారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలో 51 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటింగ్ ప్రక్రియకు సిద్దం చేసారు. ఈ పోలింగ్ కేంద్రాల ద్వారా మండలంలోని 47708 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం వరకే పూర్తి చేసారు. మానుకోట జిల్లా కేంద్రంలో పోలింగ్ మెటీరియ్ అందుకున్న పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన వాహనాల ద్వారా మండలంలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు బందోబస్తు నిర్వహణకు పోలీసులు కూడా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు మండలానికి ఆరుగురు సెక్టోరియల్ అధికారులను కూడా నియమించారు. సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన గుండెంగ గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను తహసిల్దార్, ఎంపిడిఓ లు పర్యవేక్షించనున్నారు. ఇదిలా ఉండగా ఓటర్లను పెద్ద సంఖ్యలో పోలింగ్‌కు తరలించేందుకు రాజకీయ పార్టీల శ్రేణుల ఆధ్వర్యంలో తమ వంతు ప్రయత్నాలను ఆదివారం ఉదయం నుండే ప్రారంభించారు.

## ఓటే మీ ఆయుధం-ధైర్యంగా ఓటేయండి

**- జిల్లా ఎస్పీ డా॥ శబరిష్, పిఐపిఎస్**

**- రేపటి ఎన్నికలకు పకడ్బందీ చర్యలు**

**- మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక నజర్**

*మొదటి పేజి తరువాయి :*

*ములుగు, మే 12, ప్రభాతవార్త:*

రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ రోజు ఈవీఎంలను పంపిణీ కేంద్రం నుండి జిల్లాలో గల అన్ని పోలింగ్ కేంద్రాలకు భారీ భద్రత మధ్య తరలించడం జరిగినది. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ భద్రత పరంగా సూచనలు అందించడం జరిగినది (బ్రీఫింగ్) ఒక్కో కేంద్రానికి ఒక్కో పోలీస్ అధికారిని నియమిస్తూ పంపిణీ కేంద్రం నుండి ఈవీ ఎంలకు రక్షణగా పంపడం జరిగినది. ఈ సదర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతి యుతంగా జరిగేలా భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకున్నామని ప్రతి పోలింగ్ స్టేషన్లో ఒక పోలీసు అదికారి ఉంటారని ఏటువంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించే లాగున పెద్ద సంఖ్యలో రూట్ మొబైల్ పార్టీలను నియమించడం జరిగి నదని సెక్టార్ ఇన్చార్జిలనే కాకుండా ఒక్కో ప్రాంతానికి డీఎస్పీ స్థాయి అధి కారులను నియమించినట్లు తెలియజేశారు. అలాగే మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలలో భారీ మొత్తంలో కేంద్ర ఆర్మ్యాడ్ బలగాలు స్పెషల్ పార్టీ పోలీసులు ద్వారా భారీ భద్రత విధించా మని ఎన్నికలకు ఆటంకం కలగకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకు న్నామని ఎవరికి భయపడకుండా ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును వినియో గించుకోవాలని కోరారు.



## నర్సంపేటలో ప్రజలకు ఓటరు చైతన్య కార్యక్రమం

*నర్సంపేట, మే 12, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని డాగ్ బంగ్లా(గెస్ట్ హౌస్) ఎదరురు ఆటో అడ్డా దగ్గర డ్రైవర్లకు,దుకాణ యజమానులకు ,ప్రయాణికులకు,ప్రజలకు ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటింగులో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుని నిజాయితీగా ఓటు వేసి మంచి నాయకులను ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నుకొని ఓటింగ్ శాతాన్ని 100శాతం పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వయంకృషి సంస్థ నిర్వహాకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకుంటేనే ఓటింగ్ శాతం పెరిగి సరి అయిన మంచి నాయకులు ఎన్నుకోబడుతారని తెలియజేశారు. స్వచ్ఛంధ వాలంటీర్ పంజాల రాజు, ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు, దుకాణ యజమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టుపట్టించిన డిటిడివోను సస్పెండ్ చేయాలి

**ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్ డిమాండ్**

*నర్సంపేట, మే 12, ప్రభాతవార్త*



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ, జనగామ జిల్లాలలో మూడు సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టుపట్టించిన డిటిడివో ప్రేమకళపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన నర్సంపేటలో విలేకరులతో మాట్లాడుతూ డిటిడివో ప్రేమకళ మూడు సంవత్సరాలుగా అడ్డదారిన క్రింది స్థాయి గిరిజన సంక్షేమశాఖ వసతి గృహాలు ఆశ్రమ పాఠశాలలో పోస్టుమెటిక్ వసతి గృహాల్లో పనిచేస్తున్న వార్డెన్లు, వర్కర్లు, కాంటిజెన్సి ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కారణం లేకుండా వారిని సస్పెండ్ చేసి తిరిగి ఉద్యోగాల్లో పెట్టుకోవాలంటే లక్ష రూపాయలు తీసుకుంటుందన్నారు. ఒక వార్డెన్‌కు అదనపు బాధ్యతలు అప్పచెప్పి వారి నుండి రైతు బిల్లులో 20 శాతం డబ్బులు వసూలు చేసి కోట్ల రూపాయలు గడించిందన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. డీసీడీవోకు గతంలో ఉన్న ఆస్తి ఎంత ప్రస్తుతం ఉన్న ఆస్తులపై ఏసిబిచే విచారణ చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు పౌష్టికమైన ఆహార పదార్థాలు అందిస్తూ మంచి సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా హాస్టళ్లలో ఎలాంటి మౌళిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. హాస్టళ్లలో డ్రైనేజి సమస్య, బాత్‌రూమ్‌లు, క్లాసురూమ్‌లలో కుర్చీలు, ఫ్యాన్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు డిసిడివోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

*దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త*



మండలం లోని చాపలబండ గ్రామానికి చెందిన కంచరకుంట్ల రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు ఆరె జైపాల్ రెడ్డి, కంచరకుంట్ల శ్రీనవాస్ రెడ్డి, రవీందర్ నాయక్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

*దుగ్గొండి, మే 12, ప్రభాతవార్త*



నెలలో సంపాదించిన సంపాదనను ఒక రోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవిచ్చవచ్చునని చైతన్య పురుషత పొదుపు సంఘం అధ్యక్షులు అనుమాండ్ల ఈశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కత్తి సూరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతిడి భార్య కత్తి జయకు చైతన్య పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామాహిక భీమా ఇన్సురెన్స్ రూపాయలు 70వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత ఒక్కరు పురుషుల సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లకుండా పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది రుణాలను పొందాలన్నారు. పురుషుల సంఘాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఉపాధ్యక్షులు కందకట్ల మధన్ మోహన్, డైరెక్టర్స్ సౌదారపు కొంరెల్లి, కోరం చంద్రమోహన్, ఈదుల గణపతి, విగ్నేశ్వర్, శ్రీరాముల ప్రశాంత్, కోచన రాజేందర్, నల్లగొండ కోటి, నల్లగొండ రమేష్, గణకుడు దండుక కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్స్ డే వేడుకలు

*నెక్కొండ, మే 12, ప్రభాతవార్త*



ట్రూ గాస్పెల్ హీలింగ్ మినిస్ట్రీస్ సొసైటీ వారు మదర్స్ డే రోజును పురష్కరించుకొని కేక్ కట్ చేసి సన్మాన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ యొక్క ట్రెజరర్ మాలోతు రాధాబాయి ఈ సమాజంలో తల్లి యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యమైందని అలాగనే ఒక స్త్రీగా ఈ సమాజంలో ఒక తల్లిగా కుటుంబంలోనూ ఎలాగూ ఉండవలెను వారికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అయినా దొడ్డ హేమలత, ఎగ్జిక్యూటివ్‌మెంబర్స్ అయినా దేశబోయిన వరలక్ష్మి, జాటో దివ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సొసైటీ యొక్క జనరల్ సెక్రటరీ అయినా మాలో శంకర్ మదర్స్ డే సందర్భంగా తల్లి యొక్క పాత్ర గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈ సొసైటీ యొక్క కమిటీమెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు

**-ముందస్తు సమాచారం ఇవ్వని ఆర్టీసీ అధికారులు**

**-పరకాల బస్టాండ్‌లో ప్రయాణికుల ఇక్కట్లు**

*పరకాల-ప్రభాతవార్త:*



ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఆర్టీసీ బస్సులను ఆయా రూట్లలో తరలించంతో పరకాల బస్టాండ్‌లో బస్సుల కొరత ఏర్పడింది. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులను ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు అధికార యంత్రం ఏర్పాటు చేసింది. పరకాల డిపో బస్సులు దాదాపుగా ఆయా రూట్‌లలో ఎన్నికల విధులకు కేటాయించారు. దీంతో కేవలం భూపాలపల్లి వరంగల్-1 డిపో బస్సులు మాత్రమే పరకాల బస్టాండ్‌కు చేరాయి. హన్మకొండకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బస్సులు లేకపోవడంతో ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించి తమ గమ్యస్థానాలకు చేరారు. పార్లమెంట్ ఎన్నికల నేసథ్యంలో బస్సులు తరలిస్తామని బస్సులు నడవవని ముందస్తుగా ఆర్టీసీ అధికారులు సమాచారం ఇవ్వకపోవడంపై ప్రయాణికులు తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు బస్సుల సమాచారం తెలుసుకునేందుకు కంట్రోలర్ సరైన సమాధానం చెప్పకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసహానం వ్యక్తం చేశారు. తాము సమాచారం ఎలా తెలుసుకోవాలని, బస్సుల రద్దు పట్ల ఎలాంటి ముందస్తు ప్రకటన చేయకపోవడం ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమని వాపోతున్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## పోలింగ్ సర్వం సిద్ధం

*నెల్లికుదురు, మే 12, ప్రభాతవార్త*




మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామపంచాయతీల పరిధిల్లో నేడు నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని విదాలుగా ఏర్పాట్లను పూర్తిచేసి చేసినట్లు స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని ఆయా గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న మొత్తం ఓటర్లు 40,071గాను 45 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు నెల్లికుదురులోని 138 పోలింగ్ కేంద్రం,బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన 148 పోలింగ్ కేంద్రాలను ఆదర్శ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీరు, విద్యుత్, గాలి, వెలుతురు,మెడికల్ వంటి సౌకర్యాలను కల్పించామని ఓటర్లు తమతమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సిసిలు ఏ పుల్లయ్య, బండపల్లి వెంకటేశ్వర్లు,బిఅఎల్‌ఓ ఐ పద్మ,విఓఏ స్వప్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : మండలంలోని 12గ్రామపంచాయతీలకు గాను 22పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని,మండల వ్యాప్తంగా 18104 మంది ఓటర్లు ఓటు హోక్కును వినియోగించుకోనున్నట్లు ఇంచార్జీ తహశీల్దార్ తల్లూరి దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మండల కేంద్రంలోని 59వ బూత్‌ను ఆదర్శ బూత్‌గా,63వ బూత్‌ను మహిళలకు కేటాయించినట్లు తెలిపారు.

**పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి**

రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నర్సంపేటలోని 103సెగ్మెంట్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి కృష్ణవేణి తెలిపారు. 283 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సామాగ్రి, సిబ్బంది నియామకం పూర్తిచేశామన్నారు. మొత్తం 1350 మంది సిబ్బందితో పాటు 23మంది మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 12 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె గ్రామంలో సొప్పరి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకులు కోడూరు శివకుమార్‌గౌడ్ ఆదివారం పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ కులసంఘం పెద్దలు యాట రామచంద్రయ్య, యాట సత్తయ్య, యాట మహేష్, కురాం కనకయ్య, కురాం వెంకటయ్య, తేలుశ్రీనివాస్, భాస్కర్, కమలాకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంచనీయ ఘటనలకు తావులేకుండా 1000 మంది పోలీసులతో భద్రతా చర్యలు చేపట్టాం**

**-మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా**

**-సోషల్ మీడియాలో అసత్య ప్రచారం, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

లోక్ సభ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. 1000 మంది జిల్లా, (టిఎస్ఎస్‌పి, శిక్షణ కానిస్టేబుళ్లు) మరియు కేంద్ర (3కంపేనీల సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ బలగాల) పోలీస్ బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి వెల్లడించారు. ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్‌టి)/స్ట్రయికింగ్ ఫోర్స్/స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/లతో పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.

**-స్వాధీన పరుచుకున్న వివరాలు...**

**-ఇప్పటివరకు స్వాధీనపరుచుకున్న నగదు 4780160-రూపాయలు**

**-లిక్కర్ 3770 లీటర్లు సీజ్ చేయడం జరిగింది**

**-జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 451**

**-లైసెన్సుడు ఆయుధములు డిపాజిట్..**



ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియా మవళి అనుసారంగా జిల్లాలో లైసెన్సు కలిగిన మొత్తం 8 ఆయు ధాలను డిపాజిట్ చేశారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో, ఎలాంటి భయం, వత్తిడి లేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి. అందుకు ప్రజలకు తగిన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓటు ఉన్న అందరు ఓటు వేయాలని ఎస్పి గారు కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం ఇతర విలువైన వస్తువులు తరలింపు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి భయం లేకుండా ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కిరణ్ ఖరే కోరారు.

# పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి

**-ఎన్నికల సామాగ్రి పంపిణీ**

**-జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,మే12,ప్రభాతవార్త*

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఆదివారం స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందిని తరలించే వాహనాలకు జిపిఎస్ అను సందానంతో ఏర్పాట్లు చేశామన్నారు. మహబూబాబాద్(101) నియోజకవర్గ పరిధిలో 287పోలింగ్ బూతులు, పోలీస్ ఇబ్బంది 287, ఈవీఎంలు 287, 62బస్సులు, ఎన్నికల అబ్జర్వర్లు 2, సెక్టార్ అధికారులు 32మంది ఎన్నికల విదుల్లో పాల్గొంటారన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ సమయం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటలకు ముగుస్తుందన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమల్లో ఉందని పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల



దూరంలో ప్రజలు ఉండాలని సూచించారు. ఓటర్లు ఎలాంటి ప్రలో భాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలన్నారు. ఈ ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, ఆర్డివో అలివేలు, జెడ్పిసీఈవో నర్మద, గ్రౌండ్‌వాటర్ డిడి సురేష్, స్వీప్ నోడల్ అధికారి మరియన్న, సంబందిత నోడల్ అధికారులు, పిఓలు, ఏపివోలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

**- కేంద్ర సాధరణ ఎన్నికల పరిశీలకులతో కలసి ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలన**

**- ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను తెలియజేసిన ఏఆర్‌ఓలు**

**- అసంబ్లీ సెగ్మెంట్‌లో 230 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 21 రూట్లు**

**- 279 పోలింగ్ కేంద్రాలకు మొత్తం 37 రూట్లలో రూట్‌మాప్ ఆధారంగా తరలిన ఎన్నికల సిబ్బంది**

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*వరంగల్ కలెక్టరేట్, మే 12, ప్రభాతవార్త:*

పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రాశీణ్య అన్నారు. ఆదివారం ఎనుమముల మార్కెట్ యార్డ్‌లో కొనసాగుతున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను ఎన్నికల సాధారణ





పరిశీలకులు, బండారి స్వాగత్ రణ్వీర్ చంద్‌తో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్యతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ..ఎన్నికల్లో పోలింగ్‌కు అవసరమైన సామాగ్రి తరలింపు, తీసుకురావడంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా విధులు నిర్వహించాలని ఎన్నికల అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు అసెంబ్లీ సెగ్మెంట్‌లో 230 పోలింగ్ కేంద్రాలకు, మొత్తం 21 రూట్లలో, వర్షన్నపేట అసంబ్లీ సెగ్మెంట్లో 279 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని తీసుకెళ్లాయని, సెక్టోరియల్ అధికారుల సమక్షంలోనే ఈ బస్సులు వారికి కేటాయించిన రూట్లలో, ప్రతి బస్సుకు పోలీసులు ఎస్కార్డ్‌గా వెళ్లాయన్నారు. ఆదివారం ఏను మాముల మార్కెట్ యార్డులో వరంగల్ తూర్పు, వర్షన్నపేట అసంబ్లీ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవీఎంలు, వివిప్యాట్ల పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ఏఆర్‌ఓలు అశ్విని తానాజా వాఖేడ్, సిదం దత్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్‌లు ఇక్బాల్, నాగేశ్వరరావు విజయ్ సాగర్లతో పాటు రెవిన్యూ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లను ఆకర్శించేలా

# ఆదర్శ పోలింగ్ కేంద్రాలు

*పరకాల-ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపడుతోంది.ఆ దిశగా ఓటర్లను ఆకర్షించేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది.గత ఎన్నికల్లో మహిళలకు ప్రత్యేక పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయగా..ఈసారి యువత, దివ్యాంగులకు సైతం ఏర్పాటు చేశారు.ఓటర్లను ఆకర్షించేలా ముస్తాబు చేయడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించారు. పండగ వాతావరణాన్ని తలపించేలా అన్ని విభాగాలకు సంబంధించి మోడల్ ఫర్ ఆల్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చి దిద్దారు. ఇందులో భాగంగా పరకాల పట్టణంలో మూడు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**ఆదర్శ పోలింగ్ కేంద్రాలివే...**

పరకాల నియోజకవర్గంలోని 239 పోలింగ్ కేంద్రాల్లో ఆదర్శ పోలింగ్ కేంద్రా లుగా ఐదింటిని ఎంపిక చేశారు.ఇక్కడ ఓటర్లను స్వాగతం పలికేలా తోరణాలు, ఇతర సౌకర్యాలు కల్పించారు.పరకాల పట్టణంలోని వెలమవాడ ప్రాథమిక పాఠశాల,ఉర్దూ మీడియం పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.ఇక్కడ ఓటర్లను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

# వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి**

*మరిపెడ,మే12,ప్రభాతవార్త*



నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో వైద్య సిబ్బంది ఓటర్లకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారి కళావతిబాయి అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని సెయింట్ అగస్టీన్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని 264బూతులలో ప్రతి బూత్‌లో ఒక వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిభిరంలో కట్లతోపాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఓటర్లకు వైద్యసేవలు అందించాలన్నారు. వారి వెంట వైద్యులు రవి, స్వామి, ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా వర్కర్లు శారధ, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

**- ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానితో ఓటువేయవచ్చు**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*జనగామ టౌన్, మే 12 ప్రభాతవార్త :*

ఓటరు గుర్తింపుకార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్‌కార్డు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎ కార్డు, బ్యాంక్, పోస్టాఫీస్ వారు జారీచేసిన పాస్‌పుస్తకాలు, కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా, స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాన్‌కార్డు, ఎన్సీఆర్‌కింద ఆర్జీఐ జారీచేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీచేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు (యూడీఐడీ) లలో ఏదో ఒకదానితో ఓటువేయవచ్చని తెలిపారు. పోలింగ్‌రోజు ఈనెల 13న అర్హులైన ప్రతీ ఓటరు తమ ఓటును తప్పనిసరిగా వేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.



# పోలింగ్ అధికారులు ఎన్నికల సామాగ్రి సరిచూసుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకై ఎన్నికల పోలింగ్ అధికారులు స్వీకరిస్తున్న సామాగ్రిని జాబితా ప్రకారం సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ల రిసెప్షన్ సెంటర్లను ఆయా సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పంపిణీ చేస్తున్న సామాగ్రిని కలెక్టర్ సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు.



పోలింగ్ నిర్వహించే అధికారులు సామాగ్రిని జాబితా ప్రకారంగా పరిశీలించుకోవాలని జాబితాలోసూచించిన విధంగా ప్రతీ ఒక్కటి తప్పనిసరిగా తీసుకుని వెళ్లాలన్నారు. అనంతరం పోలింగ్ అధికారులకు ఏర్పాటుచేసిన భోజన వసతిని పరిశీలించారు. వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులకు తెలియచేశారు. సకాలంలో ఎన్నికల పోలింగ్ సామాగ్రి స్వీకరణ అనంతరం ఏర్పాటుచేసిన వాహనాలపై పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ నిర్వహణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్ణీత వ్యవధిలో పోలింగ్‌శాతం నివేదికలను అందించాలన్నారు. కలెక్టర్ వెంట పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీఎస్.వెంకన్న, దేవరాయి కొమురయ్య, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ నమోదును సత్వరం అందించేందుకు అవగాహన పొందాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఓటింగ్ నమోదు శాతాన్ని సకాలంలో పంపించేందుకు అధికారులు డాటా నమోదు సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్‌సభ సాధారణ ఎన్నికలు-2024సందర్భంగా ఈనెల 13(సోమవారం) నిర్వహించే పోలింగ్ సమాచార నివేదికలు సకాలంలో జిల్లాకేంద్రానికి అందేలా మూడుసెగ్మెంట్లకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమ్యునికేషన్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. 98-జనగామ, 99-స్టేషన్‌ఘన్‌పూర్, 100-పాలకుర్తి నియోజకవర్గాలను మూడు బృందాలుగా చేసి ఉదయం 7గంటల నుంచి నిర్వహిస్తున్న పోలింగ్‌ను ప్రతీ రెండుగంటలకు నివేదికలు అందించేలా శిక్షణ ఇప్పించారు. ఉదయం 9గంటలకు, 11గంటలకు, అలాగే మధ్యాహ్నం ఒంటిగంటకు, సాయంత్రం 3గంటలకు, 5గంటలకు సకాలంలో సమాచారం అందేవిధంగా సెగ్మెంట్ల వారీగా కంప్యూటర్స్‌ను ఏర్పాటు చేసి జిల్లా అధికారులను పర్యవేక్షణ నిమిత్తం నియమించారు. అధికారుల ఆధ్వర్యంలో డాటా ఆపరేటర్లను ఏర్పాటు చేసి సకాలంలో నివేదికలు పంపించేలా ఈ డిస్ట్రిక్ మేనేజర్, ఎన్‌ఐసీ అధికారులతో సాంకేతికపరంగా శిక్షణ ఇప్పించారు. డాటా ఆపరేటర్లను అప్రమత్తం చేసుకోవాలని నివేదికలు సకాలంలో పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీఓ మొగులప్ప, ఎన్‌ఐసీ రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, మూడు నియోజకవర్గాలకు కేటాయించిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎలక్షన్ సెక్షన్ అధికారులు శ్రీనివాస్, శంకర్, సతీష్, డాటా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*పాలకుర్తి, మే 12 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని కుంట నర్సయ్య తండ్రి బక్కయ్య దుక్కిటెద్దు విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. సుమారు దాని విలువ రూ.50వేలు ఉంటుందని, ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశారు.



## వైభవంగా శ్రీసోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

**-108లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

*పాలకుర్తి, మే 12 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ప్రథమ వార్షికోత్సవ ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఏకాదశ రుద్రాభిషేకం ఆవుపాలు 108లీటర్లతో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా ఆలయాన్ని వైభవంగా పూలతో అలంకరించారు. ఆరుద్రోత్సవం కార్యక్రమంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలు నిర్వహించిన భజనలు భక్తులను అలరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే ఎన్నికలకు సర్వం సిద్ధం

*పాలకుర్తి, మే 12 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలకోసం పాలకుర్తి సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఎన్నికల అధికారులు ఎన్నికల పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఆదివారం పోలింగ్ సిబ్బంది అధికారులు ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రితో సంబంధిత పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

## ఎన్నికల విధులలో కేయూ ఉద్యోగులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని లోకసభ ఎన్నికల విధులలో కేయూ ఉద్యోగులు డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్, నాగవెల్లి ఎల్లయ్య, తాటి దామోదర్, సునీల్ కుమార్, బీసీఎం రాజు, మహమ్మద్ మజార్, ఎండి.ఆజామ్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఎన్నికలకు సర్వం సిద్ధం

*తరిగొప్పుల, మే 12 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని 15గ్రామపంచాయతీలకు గాను 15,717ఓటర్లు ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఓటింగ్ కొరకు ఎన్నికల అధికారులు మండలంలో 21పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలను అధికారులు అమర్చారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు తెలిపారు.

## ఫెడరేషన్ కప్‌లో ప్రతిభ చూపిన బాలికలు

*బచ్చన్నపేట, మే 12 ప్రభాతవార్త :*



నేషనల్ ఆరవ ఫెడరేసన్ పోటీల్లో తెలంగాణ నుంచి బాలికలు పాల్గొని ప్రతిభ చూపి వివిధ రకాల పథకాలను సాధించారు. గోవాలో ఈనెల 10నుంచి 12వరకు జరిగిన పోటీల్లో అండర్ 12బాలికలు రజితం, అండర్ 17బాలురు బ్రాస్, అండర్ 19బాలురు రజితం గెల్చుకుని తెలంగాణ ఖ్యాతిని చాటారు. ఈపోటీల్లో గుజరాత్, హర్యాన, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, పాండిశ్చేరి, తెలంగాణ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వారికి కోచ్ నసీర్, మేనేజర్ హేమ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి తెలంగాణ బాడీ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. రాబోయే ఒలంపిక్స్, అసియా క్రీడల్లో పాల్గొని తెలంగాణ సత్తాచాటాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎంపి ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

*బచ్చన్నపేట, మే 12 ప్రభాతవార్త :*

మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో సోమవారం నిర్వహించనున్న ఎంపీ ఎన్నికల పోలింగ్‌కు గాను సర్వం సిద్ధం చేసినట్లు బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 47పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి తగిన వసతులు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించామని, పోలింగ్ కేంద్రాలకు వచ్చిన సిబ్బందికి అన్ని సౌకర్యాలు కలినపంచేలా పంచాయతీలు చూసుకున్నాయన్నారు. పారదర్శకంగా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్నిశాఖల అధికారులు సహకారాలు అందించాలన్నారు. బీఎల్‌ఓలు దగ్గరుండి సిబ్బందికి సహాయ సహకారాలు ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కారోబార్లు, బీఎల్‌ఓలు, గ్రామస్థాయి అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యూనివర్శిటీ సాఫ్ట్‌బాల్ జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, మే 12 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్శిటీలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వెంకయ్యతెలిపారు. కేయూ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో సాఫ్ట్‌బాల్ జట్టును ఎంపికచేశారు. బెంగళూరులోని బెంగళూరు యూనివర్శిటీలో ఈపోటీలు ఈనెల 13నుంచి 18 వరకు జరుగుతాయని వారు తెలిపారు.